రామారెడ్డి మండల టాపర్‌గా ఆకుల నయన

రామారెడ్డి, బతుకమ్మ :ఉప్పల్ వాయి జిల్లా పరిషత్ హైస్కూల్లో చదివిన విద్యార్థిని ఆకుల నయన శ్రీ 581 మార్కులు సాధించి రామారెడ్డి మండల టాపర్గా నిలిచింది. ఈ సందర్భంగా ఆకుల నయన శ్రీ మాట్లాడుతూ ఉప్పల్ వాయి హై స్కూల్ లో చదువుతూ 581 మార్కులు రావడం చాలా సంతోషంగా ఉందని, ఈ మార్కులు రావడానికి కృషి చేసిన మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మంచి ర్యాంకు సాధించి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుస్తానని తెలిపింది.

తెలంగాణ స్టేట్ చీఫ్ సెక్యూరిటీ అడ్వైజర్ గా శివధర్ రెడ్డి

హైదరాబాద్, బతుకమ్మ :తెలంగాణ డీజీపీ శివధర్? రెడ్డికి ప్రభుత్వం కీలక పదవి కట్టబెట్టింది. తెలంగాణ స్టేట్? సెక్యూరిటీ అడ్వయిజర్? (ఎస్?ఎస్?ఏ) చీఫ్? సెక్రెటరీ హోదాలో నియమించింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేసారు. ప్రస్తుతం రాష్ట్ర డీజీపీగా ఉన్న శివధర్? రెడ్డి ఈ నెల 30న పదవి విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో ప్రభుత్వం సీవీ ఆనంద్?ను డీజీపీగా నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డీజీపీగా కీలకంగా వ్యవహరించిన శివధర్? రెడ్డికి ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది.

ముషీరాబాద్‌లో ఘనంగా జన సమితి ఆవిర్భావ వేడుకలు

ముషీరాబాద్, బతుకమ్మ :తెలంగాణ జన సమితి ఎనిమిదేళ్లుగా జనం పక్షాన నిలబడి నిలదొక్కుకున్నదని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదండరాం పేర్కొన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం లోని రామ్ నగర్ గుండు, రాంనగర్ మీసేవ ప్రాంతాలలో పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కోదండరాం పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ దబ్బు కేంద్రంగా ఉన్న ప్రస్తుత రాజకీయాలలో ప్రజల పక్షాన, ప్రజా సమస్యలపై అనునిత్యం గొంతు ఎత్తుతూ నిలబడిన పార్టీ జన సమితి పార్టీ అని అన్నారు. 8 ఏళ్ల కాలంలో ఆదివాసీల పక్షాన రైతుల పక్షాన నిరుద్యోగులకు అండగా కార్మికులకు చేదోడు వాదోడుగా పనిచేస్తూ ప్రజా సమస్యలే వేదికగా ఉద్యమిస్తున్న పార్టీ తెలంగాణ జన సమితి అని అభిప్రాయపడ్డారు. నగర కమిటీ ఉపాధ్యక్షుడు పునిరెడ్డి జైపాల్ రెడ్డి, అడిక్మెట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆవిర్భావ వేడుకలకు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం సరసయ్య, ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, ముషీరాబాద్ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సలీం పాషా, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు జస్వంత్ కుమార్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు జి.రవీందర్ యాదవ్, ముషీరాబాద్ నియోజకవర్గం జన సమితి నాయకులు మహేష్, శంకర్ సత్యనారాయణ, రమాకాంత్, మహేందర్, పార్టీ నగర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, రవికాంత్, సురేష్, సదానంద్, శివ, కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ సిబ్బంది సేవలు మరువలేనివి

ఎస్సై అనిల్ రెడ్డి

కమ్మర్ పల్లి, బతుకమ్మ :కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో బదిలీ పై వెళ్తున్న పోలీసు సిబ్బంది సేవలు మరువలేనివని ఎస్సై అనిల్ రెడ్డి అన్నారు. స్థానికంగా పని చేస్తున్న పోలీస్ సిబ్బంది బదిలీ కాగా వారిని బుధవారం ఘనంగా సన్మానం చేసి వారికి వీడుకోలు పలికారు. ఇందులో భాగంగా బదిలీ సిబ్బంది ఏఎస్సై నరేందర్, హెడ్ కానిస్టేబుళ్ళు ఈ. వెంకటేశ్వర్లు, ఎం. డి అప్పర్, కానిస్టేబుళ్లు వసుధ, చైతన్య, సర్ఫన్ కుమార్, నవీన్ చంద్ర, నందకిశోర్ లను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విధి నిర్వహణలో వారు చూపిన అంకితభావం, క్రమశిక్షణ తోటి సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కొత్త ప్రాంతాల్లో కూడా వారు ఇలాగే ప్రజలకు సేవలందిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.సన్మానం పొందిన సిబ్బంది మాట్లాడుతూ ఇక్కడ పని చేయడం తమకు మంచి అనుభూతిని ఇచ్చిందని, తోటి సిబ్బంది, ఉన్నతాధికారులు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

ఐదు తులాల బంగారం దోచుకెళ్లిన దొంగలు

కేసు నమోదు చేసి క్లూస్ టీం దర్యాప్తు

భీమ్ గల్, బతుకమ్మ:తాళం వేసి ఉన్న ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న బంగారంను ఎత్తికెళ్లిన ఘటన మండలంలోని పల్లికొండ గ్రామంలో చోటుచేసుకొంది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పల్లికొండ గ్రామానికి చెందిన తెడ్డు బాబు అనే వ్యక్తి వేసవి కారణంగా మంగళవారం రాత్రి ఇంటికి తాళం వేసుకొని ఇంటి మేడపై పడుకొన్నారు. తెల్లవారు జామున 3 గంటలకు నిద్రలేచి కిందికి వచ్చి ఇంట్లోకి వెళ్లామని వెళ్ళగా కింద ఇంటికి వేసిన తాళం పగలగొట్టి తలుపులు తెరతీసినవి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో సామాను చిందరవందరగా పడి ఉండడంతో పాటు బెడ్ రూమ్ లో ఉన్న బీరువాను పగులగొట్టి అందులోని లాకర్ లో పెట్టి ఉంచిన 5 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించుకొని వెళ్లారు. బంగారు ఉంగరం, పాతపుంగరం, చెవి కమ్మలు, మాటీలు, రింగులు, రెండు గొలుసులు, చెవి పోగుల తో పాటు వెండి పదరాశాలను దొంగలు ఎత్తికెళ్లారు. ఈ మేరకు భాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని క్లూస్ టీం తో సంఘటన స్థలానికి వెళ్లి నేరస్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పల్లికొండ గ్రామంలో తెడ్డు బాబు (47)ఇంట్లో దొంగతనం, సుమారు 5 తులాల బంగారం చోరీ బాబు తన కుటుంబంతో కలిసి 28-04-2026 రాత్రి ఇంటికి తాళం వేసి మేడపై నిద్రపోయారు, తిరిగి 29-04-2026 తెల్లవారుజామున సుమారు 03:20 గంటలకు కిందికి వచ్చి చూడగా ఇంటి తలుపులు తెరిచి ఉండటం గమనించాడు. లోపలికి వెళ్లి చూడగా ఇంట్లో సామాన్లు చిందరవందరగా ఉండగా, బెడ్‌రూమ్‌లోని బీరువా పగులగొట్టి లాకర్‌ను తెరిచి ఉంచినట్లు కనిపించింది.



లాకర్‌లో ఉన్న బంగారు, వెండి ఆభరణాలు – బంగారు ఉంగరం, పతానం ఉంగరం, చెవి కమ్మలు, మాటీలు, చెవి రింగులు, రెండు గొలుసులు, చెవి పోగులు, వెండి పాదసరాలు మొత్తం 5 తులాల బంగారంతో ఘటనపై భీంగల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, క్లూస్ టీమ్ సహాయంతో నేరస్థలాన్నీ పరిశీలించి దర్యాప్తు చేయనైనది.

పదవ తరగతి ఫలితాల్లో కామారెడ్డి జిల్లా ప్రభంజనం

97.47% ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే ముందంజ

191 పాఠశాలల్లో 100% ఫలితాలు: కలెక్టర్ మార్గదర్శకత్వమే కారణం

గతేడాది కంటే 2.82% ఉత్తీర్ణత పెరుగుదల

కామారెడ్డి, బతుకమ్మ :మార్చి–2026లో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల్లో కామారెడ్డి జిల్లా 97.47% ఉత్తీర్ణతతో అద్భుత ఫలితాలు సాధించింది. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచనలు, సలహాలు, నిరంతర మార్గదర్శకత్వంతో జిల్లాలోని 191 పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించడం విశేషం.
ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతీరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు అంకితభావంతో చేసిన కృషి, విద్యార్థుల క్రమశిక్షణ ఫలితంగా గతేడాదితో పోలిస్తే 2.82% ఉత్తీర్ణత శాతం పెరిగింది.
జిల్లా స్థాయి టాపర్స్:
ఎస్.ఐ.ఆర్ పాఠశాల విద్యార్థులు
డి. సుహృత్ 590 మార్కులతో ప్రథమ స్థానం, పి. క్యూర్ 589 మార్కులతో ద్వితీయ స్థానం, బి. శ్రీ మహర్షి 587 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. లిటిల్ స్కాలర్స్ పాఠశాల విద్యార్థిని ఎం. సుదీక్ష 587 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు.
ప్రభుత్వ పాఠశాలల టాపర్స్:
జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, దోమకొండ విద్యార్థిని ప్రణవి 582 మార్కులతో ప్రథమ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జంగంపల్లి విద్యార్థిని ఎం. సౌందర్య 580 మార్కులతో ద్వితీయ స్థానం, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, దోమకొండ విద్యార్థిని ఎన్. భవాని 578 మార్కులతో తృతీయ స్థానం సాధించారు.
జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ “విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారంతో ఈ ఘనత సాధ్యమైంది. 100% ఫలితాలు సాధించిన పాఠశాలల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు, మెరిట్ విద్యార్థులకు నా అభినందనలు. వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాల కోసం ఇప్పటినుంచే ప్రణాళికతో ముందుకు వెళ్దాం” అని పిలుపునిచ్చారు.ఉత్తమ ఫలితాలు

సాధించినందుకు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ రాజు ను, ఇతర విద్యాశాఖ అధికారులను, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు.

ఎస్సెస్సీ ఫలితాల్లో అమ్మాయిలదే హవా

టాప్ త్రి సాధించిన శ్రీ సరస్వతి విద్యా మందిర్ విద్యార్థినిలు

మండలంలో 98 శాతం రిజల్ట్

భీమ్ గల్, బతుకమ్మ :2025బి 2026 విద్యా సంవత్సరం ఎస్సెస్సీ వార్షిక ఫలితాల్లో మండలంలో అమ్మాయిలదే హవా కనిపించింది. మండలం కేంద్రం లోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ కు చెందిన అమ్మాయిలే ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచి వారి పాఠశాలకు మండలంలో టాప్ త్రి స్థానాలను సంపాదించి పెట్టారు. ఇందులో భాగంగా శ్రీ సరస్వతి విద్యా మందిర్ కు చెందిన బి. వేంకట హరిణీ 577మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలువగా అదే పాఠశాలకు చెందిన ఎం. సాయి స్మైలీ 576 మార్కులతో ద్వితీయ స్థానంలో, పిట్ల లక్ష్మిప్రణతి 575 మార్కులను సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ స్వామి మాట్లాడుతూ ఈ ఎస్సెస్సీ పరీక్షలో మండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రయివేట్ పాఠశాలల నుండి మొత్తం 413బాలురు, 400 మంది బాలికలు పరీక్ష వ్రాయగా ఇందులో 403 మంది బాలురు, 397 మంది బాలికలు పాసైనట్లు తెలిపారు. ఓవరాల్ గా తీసుకొంటే 100 కు 98 శాతం రిజల్ట్ ను సాధించినట్లు తెలిపారు. ఇందులో మండలంలో తృతీయ స్థానంలో నిలిచినట్లు ఆయన వెల్లడించారు.మండలంలో 456 మంది విద్యార్థులు 500 కంటే ఎక్కువ మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. మండలంలోని 18 పాఠశాలలు 100 లు 100 శాతం రిజల్ట్ సాధించాయన్నారు. మండలంలోనూ బాలురు 413 బాలికలు 400 మొత్తం 813 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు ఇందులో బాలురు 403 బాలికలు 397 మొత్తం ఎనిమిది వందల మంది ఉత్తీర్ణత సాధించారు మండలం 98% పర్సెంటేజ్ ఫలితాలు సాధించారు ఇందులో 577 మార్కులు బి వెంకట హరిణి 576 మార్కులు ఎం సాయి స్మైలికా సరస్వతి విద్యా మందిర్ భీంగల్, 575 కే రఘు జడ్పిహెచ్ఎస్ గోనగోప్పుల 575 పి లక్ష్మీ ప్రణతి శ్రీ సరస్వతి విద్యా మందిర్ భీంగల్, 456 మంది విద్యార్థిని విద్యార్థులు 500 కంటే మార్కులు సాధించారు 18 పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించాయి.

PITLA LAXMIPRANATHI
D/O BAPURAO
575/600 BHEEMGAL
HT.NO.2605115037

MALLELA SAI SMILIKA
D/O SAILU 576/600
BHEEMGAL
HT.NO.2605115049

BANKA VENKATA HARANI ?
D/O KRISHNA REDDY
577/600
BHEEMGAL
HT.NO.2605115173